# రోగికి మూడు నెలల పింఛన్

## ఒకేసారి అందజేత



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని జాజులకుంట గ్రామ పంచాయతీ,మలసాని కుంట గ్రామానికి చెందిన కొండేపూడి వెంకటేశ్వరరావు,యాక్సిడెంట్ జరిగి,గడచిన 3 నెలలుగా హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించిన సందర్భంగా గురువారం ఉదయం హైదరాబాద్ హాస్పటల్లో సచివాలయ సిబ్బంది వారికి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు,కూటమి ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కి, స్థానిక మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ కి,కృతజ్ఞతలు తెలియజేశారు, కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,సాయిల రమేష్, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

18వ వసంతం
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,3 జనవరి 2025
8 పేజీలు

### నరసాపురం - మచిలీపట్నం

# రైల్వే లైన్‌కు డిపిఆర్ సిద్ధం

**- కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస వర్మ**



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురం, మచిలీపట్నం రైల్వే లైన్ ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధమైనట్లు కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తెలిపారు. గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి నివాసానికి వచ్చిన శ్రీనివాస వర్మను నాయుడు సాలువా కప్పి సత్కరించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కోటిపల్లి, నరసాపురం రైల్వే లైను పూర్తి చేసేందుకు నిధులు, భూసేకరణ అడ్డంకిగా ఉన్నదని,త్వరలో వాటిని తొలగించి పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ వాటా కిందఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయని కేంద్రం అన్ని విధాల రాష్ట్రానికి సహకారం అందిస్తుందన్నారు. రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా బీపీసీఎల్ 70వేల కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రానికి దక్కిందని,ఇది పెద్ద ప్రాజెక్టు కావడంతో రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందుతుందన్నారు. పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని కేంద్రాల్లోనూ డయాలసిస్ సెంటర్‌లు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు,ఈ వార్తలో కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి జయలక్ష్మి బిజెపి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి ఇన్చార్జి మేకల సతీష్,బొమ్మిడి సునీల్,పులపర్తి వెంకటేశ్వరరావు, మారంపూడిరాము, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పలువురు తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### ట్రైకార్ కార్యక్రమాలు

## ముందుకు తీసుకువెళ్లాలి

**: చైర్మన్ శ్రీనివాసులు**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** గిరిజన సంక్షేమానికి ఉద్దేశించబడిన ట్రైకార్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేయాలని ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అధికారులను కోరారు. గురువారం స్థానిక ఐటీడీఏ, కె.ఆర్.పురం కార్యాలయంలో ట్రైకార్ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో గిరిజన ప్రాంతాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ట్రైకర్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని జెసి పి.ధాత్రిరెడ్డి పేర్కొన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు వలసలు పోకుండా స్వయం ఉపాధిపొందేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

సమావేశంలో ఐటిడిఏ ఎపివో పివిఎస్ నాయుడు,పలువురు సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఏజెన్సీ మండలాలలోని మండలస్పెషల్ ఆఫీసర్,తాహాశీల్దార్లు, యంపిడివోలతో పిసా ఎన్నికల ఏర్పాట్లుపై సమీక్షించారు.





## పాలకుంట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జెసి

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** బుట్టాయిగూడెం మండలంలోని పాలకుంట గిరిజన సంక్షేమబాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ఇన్‌చార్జి పివో పి.ధాత్రిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 10వ తరగతి విద్యార్థినులకు పుస్తకాలు,పెన్నులు బహుకరించారు.

- తరువాయి 2లో..

### ఫిబ్రవరి 1 నుండి ఉప్పుటేరుపై

# ఆక్రమణలు తొలగించాలి

**- కొల్లేరు ప్రాంతాన్ని ముంపు ప్రమాదం నుండి రక్షించాలి**
**- డిప్యూటీ స్పీకర్ కనుమూరి,ఎమ్మెల్యే డా.కామినేని,కలెక్టర్ వెట్రిసెల్వి**





**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు నియోజకవర్గంలో త్రాగునీరు, రోడ్లు, గృహనిర్మాణం, వివిధశాఖల ప్రగతి, నియోజకవర్గంలో పలుసమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన సమస్యలపై రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణం రాజు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కనుమూరి రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంను ముంపు ప్రమాదం నుండి రక్షించేందుకు ఉప్పుటేరుపై ఉన్న ఆక్రమణలను తొలగించి మరింత వెడల్పు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణలదారులకు నోటీసులు జారీ చేసి, ఫిబ్రవరి, 1వ తేదీ నుండి ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉప్పుటేరు డ్రైన్ 12 వేల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యంతో నిర్మించబడిందని,

- తరువాయి 2లో..

### ఫిబ్రవరి 1 నుండి ఉప్పుటేరుపై

# ఆక్రమణలు తొలగించాలి

**మొదటిపేజి తరువాయి**

కానీ ఆక్రమణల కారణంగా 6 వేళా క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యానికి తగ్గిపోయిందన్నారు. దీనికారణంగా గత సంవత్సరం బుడమేరుకు వచ్చిన వరదలకు కొల్లేరు ప్రాంతం ముంపునకు గురై ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కున్నారన్నారు. దీనికి ఉప్పుటేరు డ్రైన్‌పై ఆక్రమణలను తొలగించడమే శాశ్వత పరిష్కారమని, ఈ దిశగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, త్రాగునీటి సమస్య, పేదలకు గృహ నిర్మాణం వంటి ప్రధాన సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వాటి పరిష్కారాన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలో 27 కోట్ల రూపాయలతో 165 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదార్ల పనులకు సంబంధించి 51 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలిదిండిలో 50 లక్షల రూపాయలతో ప్రధాన రహదారిపై వంతెన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై గుంతలు పూడ్చే పనులను సంక్రాంతి లోపు పూర్తి చేయాలనీ, రోడ్డు నిర్మాణ పనులు,మరమ్మత్తు పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పేదలకోసం నిర్మించిన ఇళ్ల కాలనీలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రజలు ఆ గృహాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో ప్రధానంగా త్రాగునీరు, రోడ్లు, గృహనిర్మాణ సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాలువలు, డ్రైన్లలో తూడు, కిక్కిస, గుర్రపుడెక్క తొలగింపు, కాలువలలో డీసిల్టింగ్ పనులను ఏప్రిల్, మే నెల నుండి చేపట్టాలన్నారు. గత సంవత్సరం బుడమేరుకు వచ్చిన వరదల కారణంగా ఏర్పడిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉప్పుటేరు డ్రైన్ పై ఆక్రమణలు తొలగించి మరింత వెడల్పు చేసే పనులను వెంటనే చేపట్టాలన్నారు. కైకలూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ సమయంలో పేదలకు ఇళ్ల నిర్మాణానికి 28 కోట్ల రూపాయలతో భూములను కొనుగోలు చేసారని, 26 కోట్ల రూపాయలను ఆ భూములను మెరక చేసేందుకు ఖర్చు చేసారని,ఇంటి నిర్మాణానికి లబ్ధిదారుల వాటాతో కలిపి దాదాపు 80 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన కాలనీలు మౌలిక సదుపాయాలు లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీఓ అచ్చుత్ అంబరీష్,జిల్లాపంచాయతీ అధికారి కె.అనురాధ, ఆర్అండ్బి,ఆర్ డబ్ల్యూ,పంచాయతీరాజ్ ఎస్ఈ జాన్‌మోషే,త్రినాథ్‌బాబు, రమణమూర్తి, డ్వామా పీడీ సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నేపథ్యంగా అభివృద్ధి

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగర అభివృద్దే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తుందని కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు. గురువారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ కేతన్ గార్గ్ మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రానున్న పుష్కరాలకు సంబంధించి రెండు పర్యాయాలు ఉన్నతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తుచేశారు. 2027లో జరిగే పుష్కరాలకు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు..ఘాట్ ల విస్తరణ, కొత్త ఘాట్ ల ఏర్పాటు, ఘాట్ లకు వచ్చే ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, డ్రైనేజి, వంటి అంశాలపై దృష్టి పెడుతున్నట్లు ఆయన చెప్పారు. రోడ్ల విస్తరణకు సంబంధించి స్థానికుల అంగీకారం తప్పనిసరిగా పరిణగణనలోకి



తీసుకుంటున్నట్లు ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కార్పొరేషన్‌కి ఆదాయం పెంచుకోడానికి , తగిన మార్గాలను అన్వేషిస్తున్నట్లు కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు.

# పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 3 వ రోజు పోలీస్ కానిస్టేబుల్ పురుష అభ్యర్థులకు దేహ ధారుఢ్య పరీక్షలులను ప్రారంభించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్.ఏలూరు జిల్లా ఎస్పీ పర్యవేక్షణ లో ప్రారంభం అయిన ఫిజికల్ మెజర్మెంట్స్ ఫిజికల్ ఎఫ్సన్సి పరీక్షలు హాల్ టికెట్ 600 ఇవ్వగా 346 మంది అభ్యర్థులు హాజరు కాగా 211 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లుతెలిపారు.ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా, సాంకేతిక పరిజ్ఞానం, సీ.సీ.టీవీల పర్యవేక్షణ డ్రోన్‌ను ఉపయోగించి పారదర్శకంగా, నిష్పక్షపాతముగా దేహ ధారుఢ్య పరీక్షల నిర్వహణ ను కొనసాగిస్తున్న ఏలూరు జిల్లా ఎస్పీ. 3వ తేది 4వ తేదిలలో మహిళా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రత్యేకముగా మహిళా అధికారులతో పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహిళా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలు అభ్యర్థులు తమతో పాటుగా ఈ క్రింది చెప్పబడిన ఒరిజినల్ జిరాక్స్ తప్పనిసరిగా సర్పించవసినదిగా తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికట్‌లు సర్పించని యెడల వారి అభ్యర్థుత్వము తిరస్కరిచబడునని, వారికి సమయముఇవ్వబడదని ఎస్పీ వివరించారు.

అభ్యర్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌గాని సెల్ ఫోన్లు గాని వాచీలను గాని గ్రౌండ్ లోనికి అనుమతిం చరని, అభ్యర్థులు ఈ క్రింది తెలియ చేసిన ఒరిజినల్ సర్టిఫికెట్లను సర్టిఫికెట్ వెరిఫికేషన్ కౌంటర్ల వద్ద అంద చేయవలెనని కోరారు.అభ్యర్థులు ఎస్ఎస్‌సి మార్క్స్ లిస్ట్, ఇంటెర్మీడియట్ ఒరిజినల్ మార్క్స్ లిస్ట్,డిగ్రీ మార్క్స్ లిస్ట్, ప్రొవిజినల్ లేదా ఒరిజినల్ డిగ్రీ సెర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రము కమ్యూనిటి సర్టిఫికెట్‌క్రిమి లేయర్ సెర్టిఫికెట్ నోటిఫికేషన్ తేదీ తరువాత తీసుకోవాలి. ఆ సర్టిఫికేట్



తప్పకుండ తీసుకొని రావాలి.స్టడీ సర్టిఫికేట్ 4వ తరగతి నుండి 10 వ తరగతి వరకు.ఒరిజినల్ ఎన్సిసి ఆర్మీ ,నేవీఎయిర్ ఫోర్స్ సర్టిఫికెట్‌లు ఏ.బి.సి సర్టిఫికెట్‌లు.సర్విస్ సర్టిఫికెట్ లు,ఒరిజినల్ ట్రియిబుల్ సర్టిఫికేట్ లు, ఏజెన్సీ ఏరియా సర్టిఫికేట్. పోలీసు ఎగ్జిక్టివి , చిల్డ్రన్ ఆఫ్ పోలీసు పర్సనల్ , పోలీసు మినిష్టియల్, చిల్డ్రన్ ఆఫ్ పర్సనల్.,ఎక్స్ సర్విస్ మెన్. మెరిటోరియస్ స్పోర్ట్స్.స్కోరు కార్డ్ (ఒరిజినల్ రిసల్ట్ స్టేజ్–1అప్లికేషన్,స్టేజ్–IIఅప్లికేషన్. అభ్యర్థులు 1600మీటర్ల పరుగు పందెంలో డిస్ క్వాలిఫై అయితే మిగిలిన ఈవెంట్‌కు అనుమతించారు.పిఈటి ఈవెంట్‌లకు గర్భిణీ స్త్రీలకు మినహాయింపు ఉన్నది. వారు మినహాయింపు కోసంSLPRBకి SCTPC-PMTPET@slprb. appolice.gov.in మెయిల్ ద్వారా సంబంధిత పత్రాలు పంపాలి. అభ్యర్థులకు నిర్ణయించి నటు వంటి ఈవెంట్స్ పూర్తి చేయుట కొరకు అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలియ చేశారు.

## షిరిడి సాయి మందిరం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక ఆదివారపు పేటలో ఇసుకపల్లి తాతారావు ఆధ్వర్యంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శాసన సభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి)ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం.ఆర్. పెదబాబు ,శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిర్ సాయి సేవకులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వృత్తిదారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు నగరపాలక సంస్థ నందు మెప్మా ఆధ్వర్యంలో "హౌమ్ ట్రైయాంగిల్ "సంస్థ ద్వారా వివిధ రంగాలలో అనుభవము కలిగిన వృత్తిదారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్ తెలిపారు.ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోప్లంబర్లు,పెయింటర్స్, కార్పెంటర్స్, ఎలక్ట్రీషియన్, ఏసీ, వాషింగ్ మిషన్, టీవి, గ్రీజర్, మెకానిక్స్ బ్యూటిషన్లకు (పురుషులు, స్త్రీలు) సంబందించిన రంగాలలో ఉన్న సర్వీసు ప్రొవైడర్స్ ని గుర్తించి పొదుపు సంఘాల సహకారంతో వారి వివరాలు సేకరించడంజరుగుతుందన్నారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన వారికిసంబందిత రంగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తారన్నారు.ఈ సర్వీసు ప్రొవైడర్స్ వివరములు, ఫోన్ నెంబర్ చిరునామాతో సహా యప్ నందు పొందుపరుస్తారన్నారు.వీరికిగుర్తింపుకార్డు ఇవ్వడంతో పాటు వినియోగదారులతో ఎలా నడుచుకోవాలో శిక్షణ ఇవ్వబడు తుందన్నారు.ఈసర్వీస్ ప్రొవైడర్లు రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ మరియు పాన్ కార్డు జిరాక్స్ కాపిలతో తమ దరఖాస్తులను 5వ తేదీలోపు సంబందిత ఓపి సెక్షన్ నగరపాలక సంస్థ, ఏలూరువారికార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.అర్హత ఉన్నప్రతీఒక్కరు ఈఅవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనికోరారు. సంప్రదించ వలసిన ఫోన్‌నెంబర్లు : 8074683589, 9949623255.

### 'ఆట' నూతన క్యాలెండర్-2025 ఆవిష్కరణ

**ఎటపాక, మేజర్ న్యూస్ :** ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నూతన క్యాలండర్–2025 ను గురువారం అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం తహసిల్దార్ కారం సుబ్బారావు మండల విద్యాశాఖ అధికారి–2 సరియం రాజు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసీల్దార్ కారం సుబ్బారావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధికి, యువతకు ఉద్యోగ అవకాశాలు సాధించే విధంగా అలాగే చెడు అలవాట్లకు లోను కాకుండా చైతన్యమంతం చేయాలని అన్నారు.మండల విద్యా శాఖ అధికారి – 2సరియం రాజు మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆట రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ, మండల అధ్యక్షులు కాక రాజు, ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్, పాయల తులసి, గొంది లక్ష్మి, బంగారు శారద, కాంతమ్మ, ఊకే వసంతలక్ష్మి, పూనెం రామలక్ష్మి పాల్గొన్నారు.

## పాలకుంట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జెసి

**మొదటిపేజి తరువాయి**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు అంతా ఉన్నతస్థాయికి చేరుకోవాలనే లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు. ఈ సందర్భంగావిద్యాప్రమాణాలపైవిద్యార్థినులతో మాట్లాడారు .10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని, ఆదిశగా చదువుపై పూర్తిశ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల వసతిగృహ ఆవరణను పరిశీలించారు.

# ఉచిత సిలెండర్ల పథకంతో మహిళల బతుకుల్లో దీప కాంతులు





**– జిల్లాలో 4.75 లక్షల కుటుంబాలకు లబ్ధిచేకూరుస్తున్న దీపం-2 పథకం**

**ఏలూరు,మేజర్ న్యూస్:** మహిళల బతుకుల్లో దీప కాంతులు నింపే దీపం.2 పథకం బృహత్తర కార్యక్రమం ద్వారా జిల్లాలో 4.75 లక్షల కుటుంబాలకు లబ్ధిచేకూరుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. జిల్లాలో 6,53,815 లక్షల గ్యాస్ కనెక్షన్లు 4,75,723 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి సిలిండర్లు అందించడం జరుగుతుందన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లలో భాగంగా తొలి గ్యాస్ సిలిండరును మార్చి 31,2025 లోపు బుక్ చేసుకున్న వారు గ్యాస్ సిలిండర్ ధరను లబ్ధిదారులు డెలివరీ సమయంలో తమ గ్యాస్ ఏజెన్సీకి చెల్లిస్తే ఆ సొమ్ము 48 గంటల వ్యవధిలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని నవంబరు, 1నుంచి అమల్లోకి తీసుకువచ్చింది.

4,75,723 కుటుంబాలకు లబ్ధి: ద్వారకాతిరుమల మండలం ఐఎస్ రాఘవపురంలో నవంబర్ 1న జిల్లాస్థాయిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి,కందుల దుర్గేష్,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,పలువురు ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఈ దీపం2 పథకం ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 4,75,723మంది లబ్ధిదారులకు మేలు జరిగింది. గ్యాస్‌బుక్ చేసుకున్న లబ్ధిదారులందరికీ 48గంటలలోపే రూ.876లు తమ బ్యాంకు ఖాతాల్లో జమ కావడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ పి జి కనెక్షన్ ఉన్నబియ్యం కార్డులందరూ ఈ పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పొందేలా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను టోల్ ఫ్రీ నెంబర్ 1967, పీజీఆర్ఎస్‌ల ద్వారా వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను ఎప్పటికప్పుడు జిల్లా అధికార యంత్రాంగం పరిష్కరిస్తూ ముందుకు సాగుతుంది.

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం



ఏలూరు,మేజర్‌న్యూస్: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ భారతదేశానికి ఆర్థిక సంస్కరణల అమలు చేసి దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో తీసుకువెళ్లిన గొప్ప ప్రధానిగా జాతీయ ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం తీసుకువచ్చారని అతి నిరాడంబర అయినటువంటి జీవితం గడిపిన ప్రధానిగా ఆయన సేవలనుకొనియాడారు.

ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి దేశానికి తీరనిలోటని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీలు గౌడు రంగబాబు,దండు బోయిన చంద్రశేఖర్ ,బ్లాక్ వన్ అధ్యక్షులు చెక్క గుప్తా ,బ్లాక్ టు అధ్యక్షులు లంక రామ్మోహన్, నగర నాయకులు ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ ,సాదే బాబు ప్రసాద్ తీద సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మన సాంబశివరావు, వేల్పుల వెంకటేశ్వరరావు, రంభ కిషోర్ ,వల్ల కవి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీనాయకులు ,కార్యకర్తలు,పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## మంత్రులు గొట్టిపాటి,కొండపల్లితో ఆర్‌టిసి చైర్మన్ అప్పల నాయుడు భేటీ





**అమరావతి/ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని గురువారం అమరావతి లోని సచివాలయంలో ఉన్న మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడజోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు. అదేవిధంగా చిన్న పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని అమరావతిలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు.

# అనాధ విద్యార్థులకు అన్నదానం

– విహాన్ ట్రస్టు విద్యార్థుల మధ్య న్యూ ఇయర్ జరుపుకున్న కావూరి లావణ్య



**ఏలూరు,మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు లేని విద్యార్థుల పట్ల ప్రతీ ఒక్కరూ ఆదరణ చూపాలని కాంగ్రెస్ నాయకురాలు కావూరి లావణ్య పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి ఏలూరు గ్జేవియర్ నగర్ లోని విహాన్ ఛారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలను కావూరి లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య విద్యార్థులకు కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేసారు.

విద్యార్థులతో మమేకమై కలసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విహాన్ ఛారిటబుల్ ట్రస్టు విద్యార్థులకు అవసరం మేరకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థ పట్ల బాధ్యతగా ఉంటే బిడ్డలు అనాధలుగా మారరని, ప్రతీ ఒక్కరూ చెడును విసర్జించి మంచి మార్గంలో పయనించాలని కోరారు. విహాన్ ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులను ఆమె అభినందించారు. ట్రస్టు విద్యార్థులు అందరూ మంచి క్రమశిక్షణతో మెలిగి ఉన్నతభ్యాసం చేసి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, అంజి బాబు, టి. సుమన్ బాబు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ద్వారకా తిరుమల సెక్షన్ పరిధిలో కరెంటుకు అంతరాయం



ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: సెక్షన్ పరిధిలోని ద్వారకా తిరుమల సెక్షన్ పరిధిలోని 33/11 కెవి సబ్ స్టేషన్ లోని 11 కెవి ఎంహెచ్‌క్యూ లీడర్ న్యూ బ్రేకర్ వెరిఫికేషన్ ,మరమత్తులు, చెట్లు నరుకుట శుక్రవారం ఉ 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు కరెంట్ కి అంతరాయం కలుగును. కవున ద్వారకా తిరుమల,కొమ్ముగూడెం లక్ష్మి పురం,దొరసానిపాడు,గుండుగోలను కుంట కాలనీ, రాళ్ళకుంట, సత్తెనగూడెం గ్రామాలకి కరెంట్ సరపరాలో అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే ఎం.అంబేద్కర్ తెలియజేశారు.

## వైసిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు, నియోజక వర్గ ఇంఛార్జి గుడాల గోపీకి ,మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు లకు,న్యాయ వాది వైఎస్ఆర్ సీపీ మహిళా స్టేట్ జాయింట్ సెక్రెటరీ కర్రా జయ సరిత. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు,న్యాయ వాది వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ కర్రా జయ సరిత. జన్మదినం కావడంతో పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకు రాళ్లు పలువురు పాల్గొన్నారు,

## మైనారిటీ యువతీ యువకులు నైపుణ్య శిక్షణ

**ఏలూరు,మేజర్ న్యూస్:** 2025-2026 ఆర్ధిక సంవత్సరంలో నైపుణ్య శిక్షణ కొరకు సీడ్ ఏపి ద్వారా నిరుద్యోగులైనటు వంటి మైనారిటీ యువతీ యువకులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు,పార్సీలు,జైనులు)నుండిదరఖాస్తులు ఆహ్వానించడమైనది. అర్హులైనమైనారిటీ యువతీ యువకులు తమ బయో డేటాను ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏలూరు వారికి పంపవలసినదిగా మైనారిటీ అర్ధిక సంస్థ ఇన్ చార్జి కార్యనిర్వాహక సంచాలకులు ఎన్.ఎస్. కృపావరం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరముల కోరకు కార్యనిర్వాహక సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, కలెక్టరేట్ కంపౌండ్, ఏలూరు. ఫోన్ నెం.08812-242463. వారిని సంప్రదించవచ్చున్నారు.

## శ్రీ సత్యనారాయణ మూర్తి హుండీ ఆదాయం రూ 3లక్షల 68 వేలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన రంగాపురం సత్యనారాయణ మూర్తి ఆలయ హుండీ గురువారం ఉదయం లెక్కించగా హుండీల ద్వారా భక్తులు సమర్పించిన నగదు రూపేనా రూ3లక్షల 68వేల 825లు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు సహకారం అందజేయాలి

**– పాఠశాల యాజమాన్య కమిటీలకు జెడ్పి సిఇఓ సుబ్బారావు సూచన**




**భీమడోలు,మేజర్‌న్యూస్:** ప్రతిపాఠశాలను ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దేందుకు పాఠశాల యాజమాన్య కమిటీలు తమ సహకారాన్ని అందజేయాలని,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె. సుబ్బారావు కోరారు. భీమడోలు హై స్కూలులో గురువారం మండల పరిధిలో గల పాఠశాలల యాజమాన్య కమిటీలకు వారి విధులు ,బాధ్యతల పట్ల అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒకరోజు పాటు శిక్షణా తరగతులను నిర్వహించారు.వీటికి ప్రతి పాఠశాల నుంచి పాఠశాల యాజమాన్య కమిటీకి చెందిన సభ్యులు ఒకరు, ఉపాధ్యాయులు ఒకరు హాజరయ్యారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సిఇఓతో పాటు, అతిధిగా భీమడోలు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి హాజరయ్యారు.వీరు శిక్షణా తరగతులు కొనసాగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సిఇఓ మాట్లాడుతూ, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తమ విధులపట్ల అవగాహన కల్పించుకోవాలని,పాఠశాలల అభివృద్ధి బాధ్యతలను స్వీకరించాలని కోరారు.శిక్షణా తరగతులకు కోర్సు డైరెక్టర్ల గా వ్యవహరించిన విద్యాధికారులు శ్రీనివాసరావు,భాస్కర్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలుబాలల హక్కులు పరిరక్షణ, సమావేశాల నిర్వహణ, అభివృద్ధి ప్రణాళికలు తయారీ, ప్రజా భాగస్వామ్యం, సమకాలిన సమస్యల గుర్తింపు పరిష్కారం అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. మాస్టర్ ట్రైనీలుగా ఉపాధ్యాయుల ఉపేంద్ర, మస్తాన్,భీమారావుతోపాటు కమిటీసభ్యులు కె.వెంకటేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో భీమడోలు పంచాయతీ విస్తరణఅధికారి ఎ.సుందరి,భీమడోలు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ వెటర్నర్ క్రీడాకారుడు గంగాధరరావుకు కలెక్టర్ అభినందనలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:**విజయవాడ ఫన్ టైంక్లబ్ ఇండోర్ ఆడిటోరియంలో జరిగిన 9వ ఏపీ స్టేట్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్‌లో ఏలూరు నివాసి చిట్టెల గంగాధరరావు 70ప్లస్ పురుషుల విభాగంలో ఛాంపియన్ గెలవడం ద్వారా యువ క్రీడాకారులకు స్ఫూర్తి దాయకంగా నిలిచారని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అభినందించారు. ఇటీవల విజయవాడ ఫన్ టైం క్లబ్ ఇండోర్ ఆడిటోరియంలో ఈనెల 9వ ఏపీ స్టేట్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్‌లో వెటరన్ విభాగంలో విజేతగా నిలిచిన గంగాధరరావు జిల్లా కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాశానికి, శారీరక దారుడ్యానికి ఎంతో తోడ్పాటు నిస్తాయన్నారు.రాష్ట్ర స్థాయి వెటరన్ టేబుల్ టెన్నిస్ సింగల్ విభాగంలో 700కేటగిరీలో ట్రోఫీ కైవసం చేసుకుని విజేతగా నిలిచిన గంగాధరరావు యువతకు, ఔత్సాహిక క్రీడాకారులకు స్ఫూర్తి దాయకంగా నిలవడం అభినందనీయమని ప్రశంసించారు. నిరంతరం వయస్సును లెక్క చేయకుండా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జరిగే వెటరన్ విభాగంలో క్రీడల్లో రాణించి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకంగా నిలవడం విశేషం అన్నారు. ఇటీవలి విజయవాడలో ఈ నెల 9వ రాష్ట్ర స్థాయి వెటరన్ టేబుల్ టెన్నిస్ సింగల్ విభాగంలో 700 కేటగిరీలో ట్రోఫీ లో



పాల్గొనడంతో పాటు గత నెల 8న విశాఖపట్నం రైల్వే ఇండోర్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలోను, డిసెంబర్ 1న విశాఖపట్నం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలో వెటరన్ టేబుల్ టెన్నిస్ సింగల్ విభాగంలో పాల్గొని విజేతగా నిలిచి పలువురు ప్రశంసలు పొందరని తెలిపారు.

# లారీ ఢీ కొని వృద్ధుడి దుర్మరణం





**– యముడి రూపంలో అతి వేగంగా వచ్చిన లారీ తీసిన ప్రాణం**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** అతి వేగంగా వచ్చిన లారీ సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో ఆవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలోని దర్భగూడెం గ్రామంలో జాతీయ రహదారిపై గురువారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దర్భగూడెం గ్రామానికి చెందిన పైడిమర్ల సోమిరెడ్డి (70) జంగారెడ్డిగూడెంలో నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి వెళ్లి నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి తిరిగి దర్భ గూడెం వచ్చాడు రోడ్డు పక్కన ఉంచిన తన సైకిల్ తీసుకొని ఇంటికి వెళుతున్నాడు.ఈ క్రమంలో జంగారెడ్డిగూడెం వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఏపీ 39 టియన్ 1819 నెంబర్ గల లారీ సైకిల్‌ను వెనక నుండి డికొట్టడంతో పైడిమర్ల సోమిరెడ్డి లారీ క్రింద నుంచి వెనుక చక్రాల కింద పడిపోయాడు.దీంతో తల పగిలి ఛిద్రమైపోయి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.నవీన్ కుమార్ తెలిపారు.నిత్యవసరాలు తీసుకొని ఇంటికి వస్తాడు అనుకున్నా వ్యక్తి అర్ధాంతరంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యుల్లోనూ గ్రామంలోనూ తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. కళ్ళముందే నిండు ప్రాణం బలైపోవడంతో గ్రామస్తులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

**– జాతీయ రహదారిపై పలు ప్రమాదాలు**

– జాతీయ రహదారిపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణం చేయడం వలన ఇటీవల దర్భ గూడెం గ్రామంలో పలువురు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి అధికారులు ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వలన అతివేగంగా వచ్చే వాహనాలు తో ప్రమాదాలలో మృత్యువాత పడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రహదారిపై భద్రతా చర్యలు చేపట్టి మనుషుల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే బండారును పరామర్శించిన కేంద్ర మంత్రి వర్మ



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ తండ్రి బండారు ప్రతాప్ నాయుడు ఇటీవల మృతి చెందారు. గురువారం పెదకార్యం సందర్భముగా కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు,మేకా శేషుబాబు పెంద్ర వీరన్న, తదితరులు పాల్గొని ప్రతాప్ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండారు మాధవ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# దళిత నేత జాన్ కెనడీని పరామర్శించిన ఎమ్మెల్యే నాయకర్,ముదునూరి





నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్: దళిత నేత, ప్రముఖ న్యాయవాది, డిసిసిబి మాజీ డైరెక్టర్ ఇంజేటి జాన్ కెనడి, సోదరుడు రాబర్ట్ లను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజుగురువారం పరామర్శించారు. వారి తల్లి రాజ్యలక్ష్మిఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా మండలంలోని కొప్పర్రు గ్రామంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా సత్యనారాయణ



పాలకొల్లు,మేజర్‌న్యూస్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం పాలకొల్లు పట్టణ సమావేశం గురువారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈసమావేశం రాష్ట్ర అధ్యక్షులు వర్కింగ్ కమిటీ ముద్దాడ గణేష్ భవాని అధ్యక్షతన జరిగింది ,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు కోడే యుగంధర్. నియోజకవర్గ అధ్యక్షులు పొన్నమండ ముత్యలరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా గణేష్ భవాని మాట్లాడుతూ చట్టసభలలో బీసీ లకు 50 శాతం రిజర్వేషన్లు సాధించాలి అంటే. ఆర్ కృష్ణయ్యకు కేంద్ర మంత్రి గా అవకాశం కల్పించాలని డిమాండు చేశారు. వనమాల మాట్లాడుతూ బీసీ రాజకీయ రిజర్వేషన్లను ఎ.బి.సి.డిలుగా విభజించి రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షులు ముక్క సత్యనారాయణ మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా అన్నారు. ఈకార్యక్రమంలో వింజరపు శంకరం, కోరుకొండ సుబ్బారావు,తమ్మిరి వెంకటేశ్వరావు.నిలంశెట్టి సత్య ప్రసాద్. మామిడిశెట్టి పెద్దిరాజు,వివిధ బీసీ కులాల నాయకులు, జాతీయ బీసీసంక్షేమ సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గుడ్ పోలీసింగ్ ఎంతో అవసరం





**-పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉప సభాపతి 'రఘురామ'**
**- 6న భీమవరంకు మంత్రి నారా లోకేష్,**
**7న ఆకివీడుకు మంత్రి సత్య కుమార్ రాక**

**ఆకివీడు,మేజర్‌న్యూస్:** పోలీస్ సక్రమంగా ఉంటే ఒక ధైర్యం అని,గుడ్ పోలీసింగ్ ఎంతో అవసరమని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణమరాజు స్పష్టం చేశారు. గురువారం ఆకువీడు పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణం రాజు రిబన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పాల్గొన్నారు. అనంతరం ఆకివీడు, ఉండి, కాళ్ళ, పాలకోడేరు పోలీస్ స్టేషన్ సంబంధించి సుమారు కోటి రూపాయల వ్యయంతో సమకూర్చిన నాలుగు నూతన వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ ప్రజలను పర్యవేక్షించాల్సిన పోలీస్ సక్రమంగా ఉంటే ధైర్యంగా ఉంటుందన్నారు. దీనికి గుడ్ పోలీసింగ్ చాలా ముఖ్యమన్నారు. ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం అద్దె భవనంలో ఉండేదని,నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిలో త్వరలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని నియోజకవర్గం మొత్తం సుమారు 800 నుండి ఒక 1000 వరకు సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి 3 పోలీస్ స్టేషన్లను సమాచారం అందుకునేలా అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు సహకారంతో సుమారు ఒక కోటి రూపాయలు విలువ కలిగిన నాలుగు వాహనాలను ఆకివీడు, ఉండి, కాళ్ళ,పాలకోడేరు పోలీస్ స్టేషన్లకు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మిగతా వసతి గృహాలకు కూడా సుమారు 400 బెడ్స్ అవసరం ఉన్నాయని నా దృష్టికి వచ్చిందని, వాటిని కూడా ఒక వారం రోజుల్లోపుగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భీమవరం సరిహద్దు ప్రారంభంలోని పెదఅమీరం కూడలిలో రతన్ టాటా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విగ్రహాన్ని జనవరి 6వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ నెల 7న ప్రారంభించుకొనున్నట్లు ఉపసభాపతి తెలిపారు. ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు పోలీస్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడం చాలా సంతోషించదగిన విషయం ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు,భీమవరం డివిజన్ డిఎస్పి ఆర్.జి జై సూర్య, సబ్ ఇన్స్పెక్టర్లు హెచ్. నాగరాజు, జగదీశ్వరరావు, కరీముల్లా, ఎన్.శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎంపీపీ, జడ్పిటిసిలు, గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ ఉపాధ్యాయురాలికి సైన్స్ ఫెయిర్‌లో ద్వితీయ బహుమతి

నర్సాపురం,మేజర్ న్యూస్: మండల స్థాయిలో స్థానిక వైయన్ కళాశాలలో గురువారం మండల స్థాయి విద్యార్థులు, ఉపాధ్యాయుల సైన్స్ ఫెయిర్‌లో కస్తూరిబా హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయురాలు దాసి లలిత సుప్రియ ద్వితీయ బహుమతిని పొందారు.

ఆటోమేటిక్ ఫైర్ డిస్ట్రాయర్ ఫర్ గోడౌన్స్ అనే అంశంపై ఎగ్జిబిట్‌ను ప్రదర్శించినందుకు ఈ బహుమతి లభించింది. మండల విద్యాశాఖ అధికారి పి.పుష్పరాజ్యం మెమొంటో, ప్రశంసా పత్రాన్ని అందించారు. బహుమతి పొందిన లలిత సుప్రియను కేజీహెచ్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నల్లం రాజు, కరస్పాండెంట్ గొట్టుముక్కల సత్య శేఖర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది బిసోనీ, కేశ్రీనివాస్, కృపావరం, లూసి,సురేష్‌బాబు,అశోక్తదితరులు అభినందించారు.



## రూ.35 లక్షల సీఎంఆర్‌ఆఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే చింతమనేని



**పెదవేగి,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పేద వర్గాలకు మెరుగైన విద్య, వైద్య సేవలను అందిస్తూ వారికి అన్ని విధాల అండగా నిలబడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అనారోగ్యాలకు గురై, ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి చికిత్సలు పొందుతున్న దెందులూరు నియోజకవర్గ పరిధిలోని 31 బాధిత కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ.35లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందించారు. పెదవేగి మండలం వేంపాడు గ్రామానికి చెందిన మరీదు దుర్గాప్రసాద్ శాంతిల కుమార్తె అయిన మరీదు కీర్తన 2 సంవత్సరాలు ఆడుకుంటూ బిల్డింగ్ పై నుంచి పడి ప్రక్కటి ఏముకల వద్ద తీవ్ర గాయాల పాలయింది. దీంతో వెంటనే పాప తల్లిదండ్రులు విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. అయితే వైద్యానికి దాదాపు 6 లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు తెలపడంతో కార్ డ్రైవర్‌గా జీవనోపాధీ సాగించే దుర్గ ప్రసాద్ కుటుంబం ఆందోళన చెందారు.

ఈ విషయాన్ని పాప తల్లిదండ్రులు స్థానిక టిడిపి నాయకుల ద్వారా ఎమ్మెల్యే కి తెలుపగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2లక్షల 39వేల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంజూరు చేయించి బాధితురాలి కుటుంబానికి అందించారు. ప్రస్తుతం పాప ఆరోగ్యం నిలకడగా ఉందని తదుపరి వైద్య సహాయానికి కూడా,తాను పూర్తిగా అండగా ఉంటానని ఎమ్మెల్యే చింతమనేని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

## ఎస్‌పికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దాసరి



**ఏలూరు,మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మిన ప్రతాప్ శివకిషోర్‌కి టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎపి మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా దాసరి మాట్లాడుతూ సామాన్య ప్రజలకి అందుబాటులో ఉంటూ వారి రక్షణ కొరకు అను క్షణం పాటు పడుతూ మరో ప్రక్క సిబ్బందికి ఏ ఇబ్బంది కలిగిన ఆ కుటుంబానికి అండగా ఉంటున్నందుకు దాసరి ఆయన్ని అభినందించినారు.

## వీధి కుక్కలతో భయాందోళనలు



ఇరగవరం,మేజర్‌న్యూస్ : వీధి కుక్కల స్వైర్యవిహారంతొ గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులు చెందుతున్నారు. ఈదే సమయంలో కుక్కలు ఆకస్మిక మృత్యవాత పడుతుండటంతో ప్రజల్లో భయాందోళనలు మొదలయ్యాయి. కుక్కలను పట్టడం సరికాదని ఉత్తర్వులు ఇవ్వడంతో గ్రామాల్లో విపరీతంగా పెరిగి పోయాయి. దీనికితోడు చలికాలం కుక్కలు కలయిక సమయం కావడంతో వ్యాధులు కదా విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం వ్యాధులుసోకిఆకస్మికంగా మృత్యువాత పడుతున్నాయి. అవిచచ్చిపోతున్నాయి అంటే కొంత పీడ వదులుతుంది అనుకోవడం పొరపాటే ఇది తీవ్ర పరిణామలకు దారితీస్తుంది. ఏవ్యాధులవల్ల వీధి కుక్కలేకాదు పెంపుడు కుక్కలకు సైతం చచ్చిపోయే ప్రమాదం ఉంది. ఇరగవరం మండలంలో పలు గ్రామాల్లో కుక్కలు ఆకస్మాత్తుగా చనిపోతున్నాయి. ఇది అంతుచిక్కని వ్యాదని కొందరు భయపడుతున్నారు. దీనిపై ఇరగవరం పశువైద్యాధికారి డా. వై. శ్రీనివాస్ ని వివరణ కోరగా కెనిన్ పార్వో వైరస్ అని వివరించారు. ఇది డి. ఎన్.ఏ వైరస్ తెలిపారు. దీనివలన కుక్కలు ఆకస్మాత్తుగా పడిపోవడం,పిట్స్ లాగా రావడం జరుగుతుందని చెప్పారు. ఈ వైరస్ గాలిద్వారా, మలమూత్రాలుద్వారా, ఆహారద్వారా, ఒక జీవినుండి మరొక జీవికి వ్యాప్తిచెందుతుందని చెప్పారు. వ్యాక్సిన్ వేసిన కుక్కలు వీధి కుక్కలతో తిరగడం వలన కూడా ఈ వైరస్ సోకుతుందని వివరించారు. సిరలుద్వారా కిష్టాలూయిడ్స్, కొల్లాయిడ్స్ ,యాంటిబయోటిక్, యాంటీఏమిటిక్స్,యాంటిడేరియా, యాంటీ మరేజిక్ వంటి మందులు వేయించాలిని చెప్పారు. ఈ వ్యాధి సోకినా కుక్కలను ఇతర కుక్కలతో కలవకుండా ఉంచడంవలన ఈ వైరస్ వ్యాపిని అరికట్టవచ్చని చెప్పారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ వెబినార్ బ్రోచర్ విడుదల



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలూరు వైవిఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కైకలూరు సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 23,24 తేదీల్లో రీసెర్చ్ మెథడాలజీ ఇన్ మెటీరియల్స్ సైన్స్ అనే అంశంపై ఇంటర్నేషనల్ వెబినార్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.
ఈ సందర్భంగా వెబినార్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేస్తూ అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వెబినార్ సమన్వయకర్త కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకులు కే రమేష్ ను ఈ సందర్భంగా అభినందించారు.

# నిరంతర స్ఫూర్తి ప్రదాత ఎ.బి బర్ధన్

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**




**ఏలూరు,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, కార్మిక నేత, ఎ.బి.బర్ధన్ 9వ వర్ధంతి కార్యక్రమం ఆర్.ఆర్.పేట, స్ఫూర్తి భవన్ నందు జరిగినది. ఎ.బి.బర్ధన్ చిత్ర పటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పోరాటాల పట్ల ఆకర్షితుడైన బర్ధన్ దేశ స్వాతంత్ర్యంలో పాల్గొని ఆ స్ఫూర్తితో భారత కమ్యూనిస్టు పార్టీలో అంచలంచెలుగా ఉన్నత పదవులు నిర్వహించిన మహా మేధావి బర్ధన్ అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ చీలిపోయిన అనంతరం సిపిఐ పార్టీ ప్రోగ్రాం తయారుచేసి దాన్ని ఆమోదం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఎ.బి.బర్ధన్ అని కొనియాడారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ నాగపూర్ యూనివర్శిటీ విద్యార్థి సంఘ అధ్యక్షుడుగా పనిచేస్తూ,దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని సిపిఐ పార్టీలో చేరడం ద్వారా దేశంలోని ప్రజల సమస్యలకు అనేక ఉద్యమాలు రూపొందించిన మహా మేధావి బర్ధన్ అని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పోరాటాల పట్ల ఆసక్తితో అనేక పోరాటాలలో పాల్గొన్న బర్ధన్ దేశంలోని కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,కొండేటి బేబి, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వర ప్రసాద్,ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ బళ్ల కనక దుర్గారావు,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వర్కా శ్యామలా,జిల్లా సహాయ కార్యదర్శి గోర్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ.10 వేలకు పెంపు

**– ఏలూరు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా 'కీర్తి' హర్షం**



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** 2025 ఆంగ్ల సంవత్సరం ప్రారంభంలో సంవత్సరానికి 6000 రూపాయలు వున్నటువంటి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 4వేలు పెంచి 10వేల రూపాయలు చేసి ఆంగ్ల సంవత్సరంలో రైతు నోరు తీపి చేశారని ఏలూరు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి . వెంకట రామప్రసాద్ అన్నారు. నరేంద్ర మోడీ ఈ దేశానికి ప్రధాన అయినప్పనుండి వ్యవసాయం దండగ కాదు పండగలి చేయాలనే ఉద్దేశంతోటి వ్యవసాయంలో అనేక సంస్కరణలు చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగా 2018 నాటినుండి చిన్న సన్నకారు రైతులు పెట్టుబడి విషయంలో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోటి వారిని అక్కున చేర్చుకుని వారికి ప్రతి ఏట ఆరువేల రూపాయలు ఇచ్చి వారిని సత్కరించడం నిజంగా చిన్న సన్నకారు రైతులకు ఒక వరమనే చెప్పాలి. అడగకుండానే అందరికీ వరాలు ఇచ్చేటటువంటి నరేంద్ర మోడీ ఈ దేశ ప్రధానిగా ఉండటం నిజంగా మనం చేసుకున్న పుణ్యఫలమే అన్నారు.

## అయోధ్యకు ఒత్తులు తరలింపు



చాట్రాయి,మేజర్‌న్యూస్ : చనుబండ గ్రామంలో వేంచేసి యున్న ద్వితీయ పేరుగాంచిన.శ్రీ కోదండరామ ఆలయం నుంచి అయోధ్య సరయు నదితీరాన లక్ష్మణ ఘాటు యందు ప్రతి సంవత్సరం కోటి దీపోత్సవం మాఘ మాసంలో లక్షలాదిమంది భక్తుల మధ్య.ఈకార్యక్రమం జరుగును ఈసంవత్సరం చనుబంధనుఃడి.శ్రీ కోదండరామ ఆలయం నుండి శ్రీకృష్ణ చైతన్య సంఘం వారు ఆధ్వర్యంలో ఆరు లక్షల వత్తులు భక్తులు తయారుచేసి గోటితో ఒలిచిన తలంబ్రాలను అయోధ్యలో విశ్వశాంతి కోసం హెూమంలో వాడే హెూమ సమిధలను పుష్పాలుగా చేసి విష్ణు సహస్ర.నామాలతో కోటి పుష్పాభిషేకం జరుగునని కృష్ణ చైతన్య సంఘం అధ్యక్షులు కళ్యాణ్ అప్పారావు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో.ఆలయ ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి పలువురు భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# పవన్ సార్ ! ఒక్కసారి మిమ్మల్ని కలిసే అవకాశం కల్పించరూ !!

**– ఉద్యోగాలు కోల్పోయి రోడ్డునపడ్డ వందలాది వైద్య ఉద్యోగుల కోసం**

**– ఏ.పీ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ నేత జీ.వీ.వీ.ప్రసాద్ వేడుకోలు**

**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖలో తొలగించిన ఆరోగ్యసహాయకుల ఉద్యోగాల సాధన కోసం ఒక్కసారి మిమ్మల్ని కలిసే అవకాశం కల్పించాలని జనసేన అధినేత, డిప్యుటీ సీ.ఎం కొణిదలపవన్ కళ్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ అభ్యర్థించారు. గురువారం నాడాయన తమ స్వగ్రామం పొలమూరు విచ్చేసిన సందర్భంగా 'వార్త' విలేఖరితో ప్రత్యేకించి మాట్లాడుతూ, ఇది అందరి ఆరోగ్యాలను కాపాడే వైద్య ఆరోగ్య శాఖలోని వందలాది మంది ఆరోగ్యసహాయకుల కుటుంబాల ధీనగాథ అన్నారు. తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో 920 మంది హెల్త్ అసిస్టెంట్లను రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా తొలగించడం జరిగిందని, అయితే, మెరిట్ ద్వారా తిరిగి ఈ ఉద్యోగాల పునర్నియామకం చేపట్టాలని అదే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రసాద్ కోరారు.

**– ప్రభుత్వంపై నమ్మకం వున్నా పవన్ సార్ కలుగజేసుకుంటే –** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు పైనా, కూటమి ప్రభుత్వం పైనా తమకు నమ్మకం, విశ్వాసం వున్నా జరుగుతున్నా జాప్యంతో ఉద్యోగాలు



కోల్పోయిన బాధితులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని ప్రసాద్ వివరించారు. ఉద్యోగాలు కోల్పోయిన తీవ్ర వత్తిడితో ఇప్పటికే నలుగురు బలైపోయారని, మరింత మంది బలి కాక ముందే అధికారులు, ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఇది జరగాలంటే ఉద్యోగులకు అన్యాయం జరిగితే తక్షణమే స్పందించే పవన్ కళ్యాణ్ వంటి నాయకుడు రంగంలోకి దిగాల్సిందేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబందించిన అన్ని విషయాలనూ సమగ్రంగా చర్చించేందుకే పవన్ సార్ ని కలిసేందుకు ఒక్కఅవకాశం ఇవ్వాలని పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకుడు జీ.వీ.వీ.ప్రసాద్ అభ్యర్థించారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనఖీ చేసిన కమిషనర్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** స్థానిక మునుసుబువీధి పట్టణ ఆరోగ్య కేంద్ర ఆసుపత్రిని మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య గురువారంఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఆసు పత్రిలోని వార్డులను పరిశీ లించి, వైద్యం పొందు తున్న ప్రజలును వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని సిబ్బ ంది డబ్బులు వసూలు చేస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియ చెయ్యాలని పేషెంట్లకు కమీషనర్ సూచించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయిం చుకున్నారు.

## అగ్రహారానికి స్మశాన వాటికను కేటాయించండి మహా ప్రభో



**కైకలూరు,మేజర్ న్యూస్ :** గ్రామ రెవెన్యూ సదస్సులో రాచపట్నం గ్రామ శివారు అగ్రహారానికి సంబంధించి స్మశాన వాటిక హైవేలో కలిసిపోవడం వల్ల వేరే చోట దహన సంస్కారాలు చేస్తున్నారు. ఆ స్థలం చిన్నపాటి వర్షానికి మునిగిపోయి ఉండడం వల్ల ఆ స్థలం నిరుపయోగంగా ఉంది కావున గ్రామస్తులందరూ ఇంతకు ముందు జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో అర్జీ పెట్టడం జరిగినది అయినా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. కైకలూరు మండలం రాచపట్నం గ్రామంలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ కి అర్జీ ఇచ్చినారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జక్కుల విజయకుమార్,యలవర్తి సతీష్,వాసిపల్లి సతీష్ ఖన్న,మానికొండ రాజారావు,తాళం దుర్గారావు,కట్ట వీరయ్య,చిలిముంత నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విజయ లాబ్ అధినేత మురళిని పరామర్శించిన ఎమ్మెల్యే నాయకర్



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** విజయ ల్యాబ్ అధినేత లయన్ కొమ్ముల మురళిని నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ గురువారం పరామర్శించారు,ఈ సందర్భంగా నాయకర్ మురళి తల్లి కొమ్ముల సత్యవతి చిత్రపటం వద్ద పూలు వేసి అంజలి ఘటించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ బాప్టిస్ట్ లూథరన్ చర్చ్ నందు నూతన సంవత్సర వేడుకలు



**పెనుమంట్ర ,మేజర్ న్యూస్:** పెనుమంట్ర న్యూ బాప్టిస్ట్ లూథరన్ చర్చ్ నందు నూతన సంవత్సర క్రిస్మస్ వేడుకలు రాజీవ్ కాలనీ లో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పెనుమంట్ర సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, తాడిపర్తి ప్రసన్న కుమార్, ఉప సర్పంచ్ భూపతి రాజు శ్రీనివాస్ రాజు,దైవజనులు విశ్వాసులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# 15 పంచాయితీలలో ముగిసిన రెవిన్యూ సదస్సులు

**– 600 లకు పైగా అర్జీలు : 225 భూ సమస్యల పరిష్కారం**



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టి.నర్సాపురం మండలంలోని 15 పంచాయతీలలో ఇప్పటి వరకు జరిగిన రెవెన్యూ సదస్సులలో600కు పైగా అర్జీలు వచ్చాయని, అందులో 225 భూసమస్యలు పరిష్కరించామని తహసిల్దార్ కోట సత్యసాయి బాబా తెలిపారు.గురువారం రాజపోతేపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో పలువురు రైతులవద్ద అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సత్యసాయిబాబా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులవల్ల దీర్ఘకాలంగాఉన్న భూ సమస్యలను పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. చిన్న చిన్న సమస్యలను భూములు వద్దకు వెళ్లి అప్పటికప్పుడు సరి చేసే కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా మండలంలో రీ సర్వే కార్యక్రమం కూడా జరుగుతుందని తెలిపారు.

ఇప్పటి వరకు 23 రెవెన్యూ గ్రామాల్లో దాదాపుగా 7రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తయినట్లు తెలిపారు. కృష్ణారావుపాలెం ,కొల్లువారిగూడెం,రామన్నపాలెం, కృష్ణాపురం, అప్పలరాజు గూడెం,గుడ్లపల్లి,వాకలపూడి గ్రామాల్లో సమస్యలు పరిష్కరించామని వివరించారు. అనంతరం మాజీ జడ్పిటిసి సభ్యులు నల్లూరి చలపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తూ రైతుల సమస్యలు పరిష్కరిస్తూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజాక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,నాయకులు బొంతు సత్యనారాయణ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న కూటమి ప్రభుత్వం





**ఏలూరు,మేజర్‌న్యూస్:** విప్లవాత్మక నిర్ణయాలకు వాస్తవరూపమిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు.గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఆదిశగానే ఏలూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఇదేక్రమంలో ప్రజారక్షణకు కూడా ప్రత్యేక దృష్టిసారించామని ఆయన వెల్లడించారు.

కాగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వినతు లందించేందుకు వచ్చినవారితో కిక్కిరిసింది.తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి నేను న్నానంటూ వారికి భరోసా కల్పించారు.వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ప్రధానంగా పెన్షన్లు, ఇళ్ళ మంజూరుతో పాటూ సంబంధిత సమస్యలను పలువురు విన్నవించగా అండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పలువురు నగర ప్రముఖులు, ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఎమ్మెల్యే బడేటి చంటిని మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్చాలు, పుస్తకాలు అందించారు. అలాగే పలు అసోసియేషన్ల ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయకులు మారం అను తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లు పరిశీలన

**– వైద్య బృందాల కొరకు సూక్ష్మ ప్రణాళిక,రూట్ మ్యాప్ సిద్ధం చేయాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** సదరం సర్టిఫికెట్ల జారీపై వైద్య బృందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం అమరావతి నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి కె.కన్నబాబు, సెర్ఫ్ సిఇఓ వీరపాండ్యన్ సదరం సర్టిఫికెట్ల పంపిణీపై రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హాజరయ్యారు. జిల్లాకలెక్టర్ వారితోపాటు డిఆర్డిఏ పిడిఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె.సుబ్బారావు, డిఎంహెచ్ఓ డా. మాలిని,డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, నగరపాలకసంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్, డిపివో కె. అనురాధ, డిఐఓ డా. నాగేశ్వరరావు, జిజిహెచ్ఎస్ సూపరింటెండెంట్ ఎంఎస్ రాజు, తదితరులు హాజరయ్యారు. దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు,సెర్ఫ్ సీఈవో వీరపాండ్యన్ తెలిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణబాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్య బృందాలను నియమిస్తామన్నారు.సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు.వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు.అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. సోమవారం నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, విచారణకు సంబంధించిన మార్గదర్శకాలు పంపుతామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1496 మంది దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన కేటగిరిలో రూ.15వేలు చొప్పున ప్రతి నెల పింఛన్ పొందుతున్నారని చెప్పారు. ఏలూరు జిల్లాకు విజయవాడ జిజిహెచ్ నుంచి వచ్చే వైద్య బృందానికి యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, సచివాలయ సిబ్బంది, స్థానిక పిహెచ్ సి వైద్యులు సమన్వయం చేసుకోవాలన్నారు.

## సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల విద్యార్థిని సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపిక



**పెదవేగి,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల ద్వితీయ సంవత్సరపు విద్యార్థిని సహిస్త అంబ్రిన్ విద్యార్థి డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వారు ఆధ్వర్యంలో రాజమండ్రి జిఎస్ఎల్ మెడికల్ కళాశాల నిర్వహించిన యూని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ డాక్టర్ ఈ త్రిమూర్తి సారధ్యంలో సౌత్ జోన్ మహిళల వాలీబాల్ సెలక్షన్లో విద్యార్థిని సహిస్త అంబ్రిన్ ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ,సెక్రటరీ ఫాదర్ జి మోజెస్ తెలిపారు. ఈమె ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలో జిపిఆర్ యూనివర్సిటీ నిర్వహి స్తున్న వాలీబాల్ పోటీల్లో పాల్గొంటుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ స్లీవ రాజు తెలిపారు. విద్యార్థిని, ఫిజికల్ డైరెక్టర్ ఎన్ నల్ల య్యను కరస్పాండెంట్ సెక్రెటరీ మోజెస్ ,ప్రిన్సిపాల్, కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫిలిప్స్,సిబ్బందిని అభినందిం చారు.

## సిఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు



మంగళగిరి/ఏలూరు,మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ కేంద్రం కార్యాలయం మంగళగిరిలో జాతీయ అధ్యక్షులు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి 2025వ నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యదర్శి,ఎపి మాలల కార్పొరే షన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు. సిఎం సారధ్యంలో,కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు,ప్రత్యేకించి దళితులు సుఖసంతోషలతో జీవిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ 2027 జాతికి అంకితం

**– సుందర నగరంగా అమరావతి నిర్మాణం : ఎమ్మెల్యే 'పితాని'**



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు 2027 నాటికి డయా ఫామ్ వాల్, కాపర్ డాం నిర్మాణం చేసి జాతికి అంకితం చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిత్యంతో ఉన్నారని అన్నారు. గురువారం వెలగల వారి పాలెం లో 43 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రారంభించారు .అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల ఏకైక రాజధానిని అందమైన అమరావతి రాజధానిని ఇతర నగరాలకు దీటుగా సుందర నగరంగా నిర్మించేందుకు45 వేల కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టును నత్త నడకన సాగించిన జగన్మోహన్ రెడ్డి పోలవరం పరులను ఆలస్యం చేశారని ఆరోపించారు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. అప్పులవ్వలో రాష్ట్రాన్ని నెట్టి పాత బకాయిలు సైతం చెల్లించకుండా 72 వేల కోట్లు బాకీ ఉన్నారని ఎద్దేవ్వ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెలగల సుగుణమ్మ, ఎంపీటీసీ మాండ్రు శాంత కుమారి, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు వాటర్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్లు వెలగల బుల్లి రామిరెడ్డి తమ్మినేడి రామకృష్ణ ప్రసాద్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ కర్రీ అచ్యుత రామిరెడ్డి, కడలి ఏడుకొండలు గూడూరు మురళి, రవి రాజా సానబోయిన గోపాలకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్రి బుల్లి రామిరెడ్డి, వెలగల బుజ్జి రెడ్డి, పాల్గొన్నారు.